# REPORT

# OF

# CERTIFICATE COURSE

# ON

# JANAPADA KALAROOPAM KOLATAM

## (21-02-2024 to 03-04-2024)

**DEPARTMENT OF TELUGU**

**C.S.T.S. GOVT.KALASALA**

**JANGAREDDIGUDEM, ELURU DIST.**

**CHATRAPATHI SIVAJI TRI SATA JAYANTHI**

# (CSTS) GOVT. DEGRE KALASALA

*Enter to Learn - Leave to Serve*

## Jangareddigudem, Eluru Dist

Phone : 08821-225310, Visit us at : www.cstsgk.ac.in

E-Mail :jangareddigudem.manatv@gmail.com

## DEPARTMENT OF TELUGU

## CERTIFICATE COURSE ON "JANAPADA KALAROOPAM KOLATAM'

Date: 10-04-2024

The Department of Telugu was conducted a certificate course on "Janpada Kalaroopam Kolatam" from 21-02-2024 to 03-04-2024. In this Programme 40 Students Register and Completed there Course Successfully. As a part of this certificate course, we have explained to the students about Kolatam as a folk art form, importance of Kolatam, types of Kolatam, order of playing Kolatam etc. Kolatam has been described as good exercise, mental maturity, knowledge as well as interest in studies through the sport of Kolatam. Fine arts is the subject of choice for this Kolatam certificate course a certificate course on Kolatam is offered to the students with a duration of 60 hours in 30 days. So Kolatam is chosen as a subject. Through this kolatam, the students will get good knowledge, the exercise system, the greatness of the sport, the rules of kolatam and the philosophy of playing kolatam to perfection and complete the kolatam course. Dr. G. Venkat Lal, Inch of the Telugu department, trained the 40 students in a perfect manner and conducted the management well as the convenor of this Kolatam certificate course. College Principal Dr. N. Prasad Babu and faculty congratulated Dr. G. Venkat Lal for completing the course perfectly by imparting good training to the students. This Kolatam Certificate Course started on 21st February, 2024


and ended on 3rd April, 2024. Inaugural Session and closing Session for this certificate were presided over by College Principal Dr. N. Prasad Babu and Appriciated the students and course convenor Dr. G. Venkata Lal, Incharge of the Telugu Department.

**Important Guidelines on Certificate Course on Janapada Kalaroopam Kolatam**

- Programme is to be conducted for 30 days, 60 hours.
- Maximum strength for each Programme is 40
- Minimum strength for each Programme is 20
- Classes are to be conducted for 2 hr. after college hours
- Grand test is to be conducted at the end of the Programme.
- Every day student is to be given one assignment.
- On subsequent day feedback is to be obtained from each student on the performance of the previous day.

Course Convener | IQAC | Principal

3



2023-24
సమావేశము – II

29

ది. 05-01-2024

తెలుగు శాఖ సమావేశము ది. 05-01-2024 నాడు IQAC రూమ్ నందు ఉ॥ 11.00 గంటలకు నిర్వహించబడినది.

ప్రధాన అంశాలు
1. I & V సెమిస్టర్ పరీక్షలు, సిలబస్ పూర్తి చేయుట
2. IV sem, II sem తరగతులు నిర్వహణ.
3. I, III, V sem CIA marks.
4. మాతృభాషా దినోత్సవం నిర్వహణ.
5. Certificate course నిర్వహణ.
6. ఇతరములు.

తీర్మానాలు
1. I & III & V సెమిస్టర్ CIA మార్కులు పూర్తి చేయబడినవి
2. II & IV sem తరగతుల పాఠ్యప్రణాళికలు సిద్ధం చేయబడినవి
3. I & V sem విద్యార్థులకు పరీక్షలకు సిద్ధం చేయుట.
4. ఫిబ్రవరి 21 వ తారీఖు అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.
5. ఫిబ్రవరి 3 వ వారంలో జానపద కళారూపం కోలాటంపై certificate course నేర్పించాలని అందరూ ఏర్పాటు చేయాలని.
6. Naac 4-వ సైకిల్ కు సంబంధించిన పూర్తి చేయాలని.

సభ్యులు
1. డా॥ యమ్. ప్రసాద్ బాబు. (ప్రిన్సిపాల్)
2. డా॥ ఎం. మధు. IQAC కోఆర్డినేటర్
3. డా॥ జి. వెంకట లాల్ తెలుగు శాఖ — Gulal.

NAAC: C (II Cycle)

# CHATRAPATHI SIVAJI TRI SATA JAYANTHI (CSTS) GOVT. KALASALA

*Enter to Learn - Leave to Serve*

**Jangareddigudem, Eluru Dist**

Phone : 08821-225310, Visit us at : www.cstsgk.ac.in

E-Mail : jangareddigudem.manatv@gmail.com

Date: 17-02-2024

**Department of Telugu**

**Permission Letter**

To
The Principal,
CSTS Govt. Kalasala,
Jangareddigudem.

**Sir.**

**Sub:** Department of Telugu conduct a Certificate Course on "Janapada Kalarupam Kolatam" from 21-02-2024 to 27-03-2024 Permission Request- Regarding.


It is bring to your kind notice that the department of Telugu is going to conduct a Certificate Course on **"Janapada Kalarupam Kolatam"** from **21-02-2024 to 27-03-2024**. In this regard, I request you kindly give permission to conduct this Programme in the above said dates.

Thanking you sir.

Yours faithfully

(Dr. G. Venkata Lal)
Lecturer in Telugu
CSTS Govt Kalasala,
Jangareddigudem

Permitted
17/2



2023-24

Circular - VI

41

[illegible] 20-02-2024

[illegible] certificate course [illegible] 21-02-2024 [illegible] 27-03-2024 [illegible] 4.00 [illegible] 5 [illegible] 20-02-2024 [illegible]

[illegible]
[illegible]
[illegible] - 21-02-2024 —— 27-03-2024 [illegible]

| [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|
| I BA | 04 | [illegible] |
| I B.com | 03 | [illegible] |
| I BSC | 03 | [illegible] |
| II BA | 05 | [illegible] |
| II Bcom | 10 | [illegible] |
| II BSC | 02 | Vijay |

[illegible]

# విషయ సూచిక


| S. No. | Index | Page No. |
|---|---|---|
| 1 | కోలాటం | 08 |
| 2 | కోలాట ప్రస్తావన | 09 |
| 3 | కోలాట నిర్వచనం | 09 |
| 4 | రూపాంతరాలూ - పర్యాయ పదాలూ:ఉద్ది | 09 |
| 5 | కోపులు | 10 |
| 6 | ఉసెత్తుకోవడం | 10 |
| 7 | ఆట విధానం | 10 |
| 8 | జడ కోలాటం | 10 |
| 9 | ఆడటం, పాడటం | 12 |
| 10 | ఆట మొదలు | 12 |
| 11 | కోలాటానికి కొన్ని కావాలి | 12 |
| 12 | ముక్తాయింపు | 13 |
| 13 | కోలాట సామగ్రి | 13 |
| 14 | రాత్రి ప్రదర్శనం | 14 |
| 15 | ఆటగాళ్ళ అలంకరణ | 14 |
| 16 | జడ కొప్పులో బాలికలు | 14 |
| 17 | కోలాటం పాటలు | 15 |
| 16 | ప్రశ్న పత్రం | 17 |
| 17 | విద్యార్థుల పేర్లు | 20 |
| 18 | విద్యార్థుల హాజరు పట్టిక | 22 |
| 19 | ఛాయా చిత్రాలు | 24 |
| 20 | పేపర్ క్లిప్పింగ్స్ | 32 |
| 21 | ధ్రువ పత్ర నమూనా | 34 |
| 21 | ఫీడ్ బ్యాక్ | 35 |

# జానపద కళారూపం కోలాటం




ఆంధ్ర ప్రజాజీవితంలో అన్ని జానపద కళా రూపాలతో పాటు ఈ కోలాట నృత్యం కూడా తెలుగు జానపదుల జీవితాలతొ పెన వేసుకుకు పోయింది. పెద్దల్నీ, పిల్లల్నీ అందర్నీ అలరించిన కళారూపం కోలాటం.కోలాట నృత్యాలు ప్రతి పల్లెలోనూ విరామ సమయాల్లో రాత్రి పూట పొద్దు పోయే వరకూ చేస్తూ వుంటారు. భక్తి భావంతో దేవుని స్తంభాన్ని పట్టుకుని ఇంటింటికి తిరిగి ప్రతి ఇంటి ముందూ కోలాటాన్ని ప్రదర్శిస్తారు. ఈ కోలాట నృత్యాలను పెద్ద పెద్ద తిరుణాళ్ళ సమయంలోనూ, దేవుళ్ళ ఉత్సవాలలోనూ బహిరంగంగా వీధుల్లోనూ ప్రదర్శిస్తారు.

**1. కోలాటం:** కోలాటం ఒక రకమైన సాంప్రదాయక సామూహిక ఆట. కోల, ఆట అనే రెండు పదాల కలయిక వల్ల కోలాటం ఏర్పడింది. కోల అంటే కర్రపుల్ల అని అర్థమనీ, ఆట అంటే క్రీడ, నాట్యం అనే అర్థాలుండడంతో కోలాటం అంటే కర్రతో ఆడే ఆట అనే అర్థంగా భావించవచ్చు. ఇందులో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది రెండు చేతులతోను కర్రముక్కలు పట్టుకొని పదం పాడుతూ గుండ్రంగా తిరుగుతూ లయానుగుణంగా అడుగులు వేస్తూ ఒకరి చేతికర్ర ముక్కలను వేరొకరి చేతికర్ర ముక్కలకు తగిలిస్తూ ఆడతారు. సాధారణంగా వీటిని తిరుణాళ్ళ సమయంలోనూ, ఉత్సవాలలోనూ పిల్లలు, పెద్దలు, స్త్రీలు ఎక్కువగా ప్రదర్శిస్తుంటారు.విజయనగర సామ్రాజ్యం కాలంలో ఈ ప్రదర్శనలు ప్రసిద్ధంగా జరిగినట్లు అబ్దుల్ రజాక్ అనే చరిత్రకారుడు వర్ణించాడు.

విజయనగర శిథిలాలపై కోలాటం ఆడుతున్న నర్తకీమణుల శిల్పాలను నేటికీ మనం చూడవచ్చు. గ్రామదేవతలైన ఊరడమ్మ, గా ం డి మైశమ్మ, గంగాదేవి, కట్టమైసమ్మ, పోతలింగమ్మ, పోలేరమ్మ దనుకొండ గంగమ్మ, మొదలగు గ్రామ దేవతల జాతర సందర్భంగా కోలాటం ఆడుతారు.

**2. కోలాట ప్రస్తావన:** పాల్కురికి సోమనాథుడు, పండితారాధ్య చరిత్రలో అనేక జానపద కళా రూపాలను వర్ణిస్తూ కోలాటాన్ని కోలాట గొడియ అని వర్ణించాడు. ఇతర నృత్య విశేషాలను వర్ణించినంతగా కోలాట గొడియ గురించి అంతగా వివరించలో వల్ల సోమనాథుని కోలానికి కోలాటం అంతగా అభివృద్ధి పొందలేదని వూహించ వచ్చు.కాని విజయనగర సామ్రాజ్య కాలంలో ఈ కోలాటాలు ప్రసిద్ధంగ ప్రదర్శించి నట్లు విదేశీ యాత్రికుడైన అబ్దుల్ రజాక్ వర్ణించిన విషయం తెలిసిందే. ఈ నాటికీ విజయనగర శిథిల శిల్పాల గోడల మీదా, శ్రీ శైలం దేవాలయ ప్రాకారపు గోడలపైనా కోలాటం వేసే నర్తకీ మణులు కోలాటపు శిల్పాలు చిత్రించ బడి ఉన్నాయి.

**3. కోలాట నిర్వచనం:** కోలాట అనే శబ్దం కోల+ ఆట అనే రెండు దేశ్యాలయిన విశేషాల శబ్దాల కలయిక వల్ల ఏర్పడిందని, కోల అంటే కర్ర పుల్ల అని అర్థమనీ, కట్టియ, పుడక, కట్టె అనేవి పర్యాప పదాలనీ, ఆట శబ్దానికి తాండవం, నటనం, నృత్యం, నాట్యం, లాస్యం, నర్ధనం, నృత్యం, క్రీడ విహారం అనేవి పర్యాప పదాలనీ. కోలాటం అంటే పుల్లలతో నటనం, లేక నర్ధనం, లేక తాండవం అని చెప్ప వచ్చుననీ, అంటే రెండు చేతులతోనూ కర్ర ముక్కలు పట్టుకొని పదాలు పాడుతూ గుండ్రంగా తిరుగుతూ లయాను గుణంగా అడుగులు వేస్తూ ఒకరి చేతి కర్ర ముక్కను వేరొకరి చేతి కర్ర ముక్కలతో తాకించే ఒక ఆటనీ డాక్టర్ బిట్టు వెంకటేశ్వర్లు గారు వారి జానపద విజ్ఞాన గ్రంథం 76 వ పేజీలో వివరించారు. డా:వేంకటేశ్వర్లు గారు కోలాట ప్రక్రియను చక్కగా పరిశోధించిన వారు. వారి అభిప్రాయలనే ఇక్కడ పుదహరిస్తున్నాను. వారి కృషికి నా ధన్యవాదాలు.

**4. రూపాంతరాలూ - పర్యాయ పదాలూ: ఉద్ది:** ఉద్ది అంటే జత. సమానులుగా వుండే సముదాయం, జట్టు, సాంగత్యం, చెలిమి అనే అర్థాలు, జత, జంట అనేవి రూపాతరాలు............. ఎదిరి పోటీ వాటు, సమానము, సాటి.... అనే అర్థాలున్నాయి. అంటే ఇద్దరు ఆటగాళ్ళను కలిపి ఉద్ది అంటారు. కోలాటంలో ఇలాంటి కొన్ని వుద్దులుంటాయి. ఉద్దిలోని వారిని ఉద్దికాడు అని అంటారు. ఏకవచనంలో ఉద్దివాడు, ఉద్దికాడు అంటారు. అంటే జతకాడు; చెలికాడు, మిత్రుడు అనే అర్థాలు కూడా ఉన్నాయి. ఉద్ది కాళ్ళందరి పైన వుండే వాణ్ణి పెన్నుద్ది లేక జట్టు నాయకుడు అంటారు. కానీ కోలాటంలో జట్టు అంతకీ ఒక పెన్నుద్ది వుంటాడు. అందుకే అతనిని జట్టు నాయకుడూ అంటారు. జట్టు నాయకుని ఆజ్ఞమేరకు కోలాటంలో ఈ ఉద్దీలు ఏర్పడటం., విడిపోవటం జరుగుతుంది. ఉద్దీలుగా ఏర్పడిన తరువాతనే ఆటలో కర్రలు కలపటం మొదలు పెడతారు.

**5. కోపులు:** కోపు అంటే నాట్యం, నాటకం, తీర్పు, నాట్యగతి విభేదం, ఆట, నాట్య గతి విశేషం అనే అర్థాలున్నాయి. కోలాటంలో అనేక మైన గతి భేదాలనే కోపులంటారు. ఈ కోపులకు పాటలోని మొదటి చరణాన్ని బట్టీ, గతికి తగ్గ భావంతోనూ, పురాణ పురుషులైన కృష్ణ, రామ మొదలైనవారి పేర్లతో పేర్లు పెడతారు. ప్రాంతాలను బట్టి కోపుల పేర్లూ మారుతూ వుంటాయి. పలనాటి సీమలో ప్రార్థ కోపు.... ఉద్ది తిరుగుడు కోపు.... వరగత్తెర కోపు..... కృష్ణ కోపు, చెలియ కోపు, కంస కోపు, జడకోపు, భారత కోపు, భామ కోపు, లాలి కోపు, లంకె కోపు, కలువరాయ కోపు మొదలైనవి ఉన్నాయి. కోలాటంలో పాటనూ, పాట తోపాటు ఆటను మొదలు పెట్టటం ఎత్తుగడ అంటారు. అందరూ వలయంగా ఏర్పడి దేవతలకూ, దేవుళ్ళకూ, రాజకీయ నాయకులకూ జై కొట్టి, వారి వారి కిష్టమైన ప్రార్థనలు చేసి...... ఇట తయ్యకు తాధిమిత, అనడంతో ఆట ప్రారంభమౌతుంది. ఎత్తుగడ నుంచి పాట ఆట వేగాన్ని పుంజు కుంటుంది.

**6. ఉసెత్తుకోవడం:** కోలాటంలో రెండవ కాలం నుంచి మూడో కాలానికి వెళ్ళడాన్ని ఉసెత్తు కోవటం అంటారు. అప్పటివరకూ నెమ్మదిగా చిరుతలు కొడుతున్న ఆటగాళ్ళు ఒక్కసారిగా హుషారుగా, ఎగురుతూ, పాడుతూ, పాట కనుకూలంగా అడుగులు వేస్తూనే కోలాటం వేయటాన్ని ఉసెత్తుకోవటం అంటారు. దీనినే త్వరితం ఉసి.... దుడుకు అని కూడా అంటారు. ఇలా ఆటలో ఉసెత్తు కోవడం ప్రేక్షకులను ఎంతో ఆనంద పరుస్తుంది. ఈ నాడు మనం కోలాటంగా చెప్పుకునే కళారూపానికి పర్యాయ పదాలూ, రూపాంతరాలూ, అనేకం ఉన్నాయి. కోలాట పదానికి హల్లీసకమనీ, ఉద్ధితమనీ, కొట్టము, దండలాసకం, దండ నర్తనం అనే పర్యాప పదాలున్నాయి. అలాగే కోలాట పదానికి, కోలాటలు, కోలు, కోలన్నలు, కొట్టమాట, కోలన్న అనేవి రూపాంతరాలు.

**7. ఆట విధానం:** కోలాటం పట్ల ఆసక్తి ఉన్న కొందరు ఒక బృందంగా ఏర్పడి, ఈ నృత్యాన్ని చేస్తారు. కళాకారులందరూ వర్తులాకారంగా నిలబడి ఇష్ట దేవతాప్రార్థన చేసిన అనంతరం ఆట ప్రారంభిస్తారు. బృందం నాయకుణ్ణి కోలన్న పంతులనీ, అయ్యగారనీ పిలుస్తారు. ఇరవై నుంచి నలభై మంది ఆటగాళ్ళు ఇందులో ఉంటారు. ఆటగాళ్ళ సంఖ్య మాత్రం ఎప్పుడూ సరి సంఖ్యలోనే ఉంటుంది. అందరూ ఒకే విధమైన దుస్తులతో, కళ్ళకు గజ్జెలతో చూడముచ్చటగా ఉంటారు. కోలాటంలో అనేకమైన గతి భేదాలుంటాయి. వాటిని కోపులు అంటారు. కోపు అంటే నాట్య గతి విభేదం. ప్రాంతాలను బట్టి కోపుల పేర్లు మారుతూ ఉంటాయి. రాత్రీ, పగలూ ఈ ప్రదర్శనలుంటాయి.

**8. జడ కోలాటం:** కేవలం ఒక ప్రదర్శనగా మాత్రమే గాక కోలాటంలో "జడకోపు కోలాటం" అనే ప్రత్యేకమైన అంశం ప్రేక్షకులను ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది. ఆటగాళ్ళందరూ సమసంఖ్యలో సాధారణంగా ఒక చింతచెట్టు

క్రింద ఆడేటప్పుడు ఆ చింత చెట్టుకు పైనున్న కొమ్మకు ఆటగాళ్లు ఎంత మంది వున్నారో అన్ని తాళ్లు కడతారు. అన్ని సరి సంఖ్యలో మాత్రమే వుండాలి. ప్రతి ఒక్కరు ఒక తాడును పట్టుకుని గుండ్రంగా తిరుగుతూ (రెండు పక్షాలుగా చీలుతారు) . లయ ప్రకారం రెండు భాగాలుగా నిలబడిన ఒకరి స్థానం నుంచి మరోకరి స్థానంలోకి ఒకరి తర్వాత మరొకరు వరుసక్రమంలో మారుతూ తిరగడంతో ఈ తాళ్ళన్నీ ఒక క్రమ పద్ధతిలో అల్లబడిన జడ లాగా ఎంతో సుందరంగా కనబడుతుంది. జడను ఎలా అల్లారో అలాగే మరలా వ్యతిరేక దిశలో ఆడి తిరిగి విడదీస్తారు. ఈ జడకోపు కోలాటం ఓ అద్భుతమైన నాట్య విశేషం. ఒక వేళ ఈ ఆటలో ఏదేని అపశృతి జరిగితే అనగా ఎవరైనా లయ తప్పితే క్రమ పద్ధతిలో అల్లిన ఆ జడలో తెలిసి పోతుంది ఎవరు తప్పుచేశారనని. తిరిగి విడదీసేటప్పుడు కూడా అదే తప్పును చేసి ఆ జడను విడగొట్టాలి. అది మరింత క్లిష్టమైన ప్రక్రియ. తప్పు జరిగిన సమయం అతి జాత్రగా గుర్తుపెట్టుకొని ఆ జడను విడదీసేటప్పుడు అదే తప్పును చేస్తే (వ్యతిరేఖ దిశలో) ఆ జడ విచ్చుకుంటుంది. అలా చేయకపోతే ఆ జడ అనేక దారాలు కలిగి వున్నందున చిక్కుబడి పోతుంది. ఆటలో అడుగులు తడబడకుంటే జడ చాల అందంగా తయారవుతుంది. ఆ తర్వాత దాన్ని వ్యతిరేక దిశలో ఆడి విడదీస్తారు. అది అద్భుతమే. కాని మొదట ఎవరైనా ఒక చిన్న తప్పు చేస్తే .... ఎవరు తప్పు చేసారని ఆ దారం పట్టుకున్న వ్యక్తి అని తెలిసి పోతుంది. కాని ఆ తప్పు చేసిన వ్యక్తి ఆ జడను విడదీసేటప్పుడు వ్యతిరేక దిశలో ఆడుతునప్పుడు, మొదట చేసిన తప్పును అదే సమయానికి చేస్తే ఆ జడ సులభంగా విడి పోతుంది. లేకుంటే ఆ జడ ఆ తర్వాత అనేక చిక్కుముడులు పడిపోతుంది. ఇందులో విశేషమేమంటే...... తప్పును చేయడం మానవ సహజం.... కాని ఆ తప్పును సరిదిద్దు కోవడం మంచి పద్ధతి. ఈ జడ కోలాటంలో ఎన్ని అడుగులకు తర్వాత తప్పు జరిగింది, తెలుసుకోవాలి. వ్యతిరేక దిశలో ఆడుతున్నప్పుడు దాన్ని గుర్తుంచుకొని అన్ని అడుగుల తర్వాత అదే తప్పుడు అడుగు వేస్తే ఆ దారం సక్రమం అయి అల్లిన జడ యదాతధంగా విడిపోతుంది. ఇందులో ఒక ప్రాముఖ్యత ఉంది. 'తప్పులు అందరు చేస్తారు దాన్ని సరిదిద్దుకున్న వాడే గొప్ప అనే సందేశం వున్నది. దానికి ఇది మంచి ఉదాహరణ. తప్పటడుగు వేసినవాడు ఏ సమయంలో తప్పటడుగు వేశాడో గుర్తుపెట్టుకొని అదే సమయానికి అదే తప్పుచేసి సమం చేస్తే ఆ అల్లబడిన జడ సులభంగా విడిపోతుంది. లేదా..... మొదట తప్పుచేసి తిరిగి సక్రమంగా చేస్తే ఆ జడ అనేక చిక్కు ముడులతో తయారయి ప్రేక్షకుల దృష్టిలో అవమానము పాలౌతారు. కనుక తప్పడడుగు వేసి జడను సరిగా అల్లక పోయాడనే నిందకన్నా దాన్ని అదే తప్పు చేసి విడదీసేటప్పుడు అదే విధంగా ఆడితే అది విడిపోతుంది. ఇలా చేయడం అంత సులభం కాదు. కాని కొందరు నిష్ణాతులు కావాలని తప్పు చెసి .... వ్యతిరేక దిసలో అదే తప్పును చేసి ఆటను సరి చేసి తమ గొప్ప తనాన్ని నిలబెట్టుకుంటారు. అదే గొప్ప విషయం. ఎలాగైతేనేమి ఈ జడ కోలాటము అత్యంత క్లిష్టమైన ప్రక్రియ. దీనిని చూసి తరించ వలసినదే. ఆటలు, బజనలు, నాట్యాలు, వంటి అనేక విధానాలలో అత్యంత

సంక్లిష్టమైనది ఈకోలాటమె. సాధారణ కోలాటాలు ..... మామూలె... చాల నృత్యాల లాగ వుంటాయి. ఈ జడకోపు కోలాటలు మాత్రమే అత్యంత క్లిష్టమైనవి........ అసధారణమైనవి,.

**9. ఆడటం, పాడటం:** ఆటలో ఆసక్తి కలిగిన కొంత మంది ఆట గాళ్ళు బృంద నాయకుని అధీనంలో బృందంగా ఏర్పడి, కోలాట నృత్యాన్ని నిర్వహిస్తారు. ముంకారంగా నిలబడతారు. ముందుగా ఇష్టదేవతా ప్రార్థన చేస్తారు. వారు ప్రదర్శన ఇచ్చే స్థలాన్ని గరిడీ అని పిలుస్తారు. వలయంగా నిసుచున్న కళాకారులు ఇద్దరు చొప్పున ఒకరి కొకరు ఎదురుగా నిలబడతారు. వారు పట్టుకున్న చిరుతలను లయబద్ధంగా కొడతారు. వేగాన్ని పెంచడానికి జట్టు నాయకుడు ఇట్టయ్యకుడు దద్దిమితా అనడంతో లయ, తాళం మారిపోయి వలయంలో వున్న వారు కొందరు లోపల వలయంగానూ, మిగిలినారు నెలుపలి వలయంగానూ మారుతారు.

**10. ఆట మొదలు:** అప్పటితో ఆట ప్రారంభం అవుతుంది. ఇద్దరు ఇద్దరు కలిసి పట్టుకున్న పుల్లలను విడి విడిగా చేతుల్లోకి తీసుకుని కొట్టడంతో ఆట ప్రారంభమౌతుంది. అప్పుడు జట్టు నాయకుడు లయను సరి జేస్తాడు. కొన్ని ప్రాంతాలలో తాకా, తాకా, తాకా తాకా, తాకా తయ్యకు దిద్దిమి అని లయను సరిదిద్దుతాడు. మరి కొన్ని ప్రాంతాల్లో ఆకిటదిమిధిమిం, ధిమితధిమిధిం అంటూ ఎంత మంచి గురుడు గొరికేసే అనీ మరి కొన్ని ప్రాంతాలలో లాలి, లాలి, లాలి, లాలి....... లిలాయలో, లలిలాలి, లిలోయి లో లలీ, లాలి, ఎలాయ్ లో అని మరికిన్ని ప్రాంతాలలో కోలు, కోలు, కోలే, కొలన, కోలు, కోలోయ్, కోలు, కోలు, కోలే కోలన్న కోలు, కోలోయి అని లయను సరిదిద్దుతారని వెంకటేశ్వర్లు గారు తమ జానప విజ్ఞానంలో వివరించారు.

ఇలా లయను సరిదిద్దిన తరువాత ఒక పాటను ప్రారంభిస్తారు. ఆ పాటతో పాటే ఒక కోపును మొదలు పెడతారు. పాట పూర్తి అయిన తరువాత ఆ కోపులోనే సంవాద రూపంలో వున్న మరొక పాటతో ఉసెత్తు కుంటారు. ఉపెత్తు కోలాటం మారిన తరువాత ఆటను, పాటను ఇట్టయ్యకు తచ్చిజిత్త అని జట్టు నాయకు డిచ్చిన ముక్తాయింపుతో నిలుపు చేసి తరువాత ఇంకో పాటను, ఇంకో కోపును ప్రారంభిస్తారు. ఇలా బాగా అలసిపోయే వరకూ కోపులు ఆడి, ఆ రోజుకు కోలాట ప్రక్రియను ముగిస్తారు. ఇదీ కోలాట మూల రూపం.

**11. కోలాటానికి కొన్ని కావాలి:** కోలాట ప్రక్రియకు, జట్టు, జట్టు నాయకుడు, ఆటగాడు, గరిడి, లుద్ది, కోపు, ఎత్తుగడ, ఉసెత్తు, ముక్తాయింపు, ఇంతే గాక కోలాట కర్రలు, గజ్జెలు, అందెలు, కొరడా, వాయిద్యాలు, వెలుగు సాధనాలు కోలాటానికి పనికి వచ్చే వస్తువులు.;జట్టు జట్టు నాయకుడు. కోలాటం ఆడే ఆట గాళ్ళందరినీ కలిపి జట్టు అంటారు. జట్టు అంటే గుంపు లేక సమూహము అని అర్థం చెపుతారు. ఈ జట్టులోని ఆట గాళ్ళు జట్టు

నాయకుడు వుంటారు. జట్టులో సభ్యులు సరి సంఖ్యలోనే వుంటారు. బృంద సభ్యులందరూ గురువు చెప్పే మాటకు కట్టుబడి క్రమశిక్షణతో మెలగుతారు. జట్టు నాయకుణ్ణి కోలన్న పంతులనీ, పెన్నుద్దలనీ, ముందు పాటగాడనీ, అయ్యవారనీ, మేళగాడనీ వివిధ పేర్లతో పిలుస్తారు. గరిడీ ఏర్పాటు చేయడానికి, ఆట ముగించటానికీ, జట్టు నాయకుడిచ్చే సంజ్ఞలమీదే ఆధారపడి వుంటుండి. గరిడీకి స్థలాన్నీ నిర్ణయించడం లోనూ, ప్రారంభించడంలోనూ ప్రారంభించడానికి సమయం నిర్ణయించడానికి ఆయకకే అధికారం.

జట్టు నాయకుడు..............లయ, తాళం, పాటలు, ఆట బాగా తెలిసిన వాడై యుండాలి. వికలాంగులు జట్టు నాయకుడుగా పనికిరాడు. ఆరోగ్యవంతుడైన వానినే జట్టు నాయకునిగా ఎన్నుకుంటారు. కోలాట ల్జయ ప్రదానికి జట్టు నాయకుడే ముఖ్యుడు. ఆటగాళ్ళు ఇరవై మంది నుంచి, నలబై మంది వరకూ వుంటారు. వీరు సరి సంఖ్యలోనే వుంటారు. ప్రతి ఆటగాడూ రంగు రంగుల కోల కర్రలతో, కాళ్ళకు గజ్జెలతో, రంగు రంగుల చొక్కాలతో, పంచెలతో చూడ ముచ్చటగా వుంటారు. సామాన్యంగా వెలుపల గాని, గ్రామ మద్యలో వున్న ఖాళీ స్థలాల్లో గాని గరిడిని ఏర్పాటు చేస్తారు. సారిగా హుషారుగా, ఎగురుతూ, పాడుతూ, పాట కనుకూలంగా అడుగులు వేస్తూనే కోలాటం వేయటాన్ని ఉసెత్తుకోవటం అంటారు. దీనినే త్వరితం ఉసి.... దుడుకు అని కూడ అంటారు. ఇలా ఆటలో ఉసెత్తు కోవడం ప్రేక్షకులను ఎంతో ఆనందపరుస్తుంది.

**12. ముక్తాయింపు:** ముక్తాయింపు అంటే పాట, ఆట, ఒక దశకు చే5రిన తరువాత ఆటను తెగగొట్టడం అంటారు. సామాన్యంగా ఇతతయ్యకు తాధిమిత, అనే చరణాన్ని గాని, ............ కిటకిట తయ్యకు తద్ధిమిత అనే చరణాన్ని గాని వాడుతారు. ఈ చరణాన్ని ముక్తాయింపు చరణం అంటారు. తరువాత మరొక ఎత్తుడలో మరొక పాట, మరలా ఉసి, తరువాత ముక్తాయింపు., ఇలా కోపు కోపుకు ఎత్తుగడ, ఉసెత్తు ముక్తాయింపులు వుంటాయి.

**13. కోలాట సామగ్రి:** కోలాట కర్రలు మొదట సన్నగానూ, మద్యలో ఉబ్బెట్టుగానూ, చివర సన్నగానూ వుంటాయి. పట్టు కోవడానికి వీలుగా పిడి వుంటుంది. ఈ కర్రలను చేవ కలిగిన బిల్లుడు.... చండ్ర..... ఏపె..... రేల...... టేకు ... ఏగెస మొదలైన ఝాతుల చెట్లనుంఛి కర్రలను ఎంచుకుంటారు. ఈ కోలాటపు చిరుతలను చక్కగా చత్రిక పడతారు. పిడివద్ద అందెలనూ, కోల చివర గజ్జెలనూ ఏర్పాటు చేస్తారు. కోలాటం వేశేటప్పుడు వీటి ధ్వని మధురంగా వుంటుంది. ఆటగాళ్ళందరు కాళ్ళకు గజ్జెలు కట్టుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో జట్టు నాయకుడు కొరడాను భుజాన వేసుకుని ప్రదర్శనలో క్రమశిక్షణను పాటించని వారికీ, తప్పు చేసిన వారికీ ఈ కొరడా పక్కలో బల్లెంగా వుంటుంది. ఒక్కొక్క సారి అందరినీ హెచ్చరించడానికి మధ్య మధ్యన

చెళ్ళుమనిపిస్తాడు. అలాగే కోలాట బృందం మధ్యలో నాయిద్య గాళ్ళుంటారు. వారు మద్దెలనూ, హార్మోనియం, తప్పెట, తాలు మొదలైన వాటిని హంగుగా ఉపయోగిస్తారు. అలాగే కొళాట బృందం ఉసెత్తుగా నృత్యం చేసే సమయంలో, బృంద నర్తకుల్ని ఉత్సాహ పర్చటం కోసం రంగుల గులామునూ, పూలనూ, గంధాన్నీ, పన్నీరునూ చల్లుతారు.

14. రాత్రి ప్రదర్శనం: రాత్రి, పగలూ కొలాట ప్రదర్శనాలు జరుగుతూ వుంటాయి. ముఖ్యంగా రాత్రి ప్రదర్శనంలో గరిడి మధ్యలో ఒక పొడపైన కర్రను పాతి, పెట్రోమాక్సు లైటును పెడతారు. ఆ కాంతిలో బృందమంతా కనబడుతుంది. పూర్వం వెలుతురు కోసం కాగడాలనూ, ఆముదపు దీపాలనూ, కిరసనాయిలు పెద్ద బుడ్లనూ వాడే వారు. ఇప్పటికీ మారు మూల పల్లెల్లో ఈ నాటికీ ఈ విధానాన్ని అనుసరిస్తున్నారు.

15. ఆటగాళ్ళ అలంకరణ: సమసంఖ్యలో అందరూ, అన్ని త్రాళ్ళు పట్టుకుని గుండ్రంగా నిలుస్తారు. వీరు రెండు పక్షాలుగా చీలుతారు. రెండు పక్షాలకూ ఇద్దరు నాయకు లుంటారు.వారు లయ ప్రకారం రెండు భాగాలుగా నిలబడిన కేంద్రం నుంచి మరో కేంద్రానికి ఒకరి తరువాత మరొకరు వరుస క్రమంలో తిరిగడంతో ఈ త్రాళ్ళన్నీ అల్లబడిన జడలాగా ఎంతో సుందరంగా కనబడుతుంది. ఇలా జడను అల్లడం ప్రారంభించి, జడ పూర్తి అయ్యే వరకూ పాట పాడుతూ అల్లుతూనే వుంటారు. ఈ అల్లికలో ఈ ఒక్కరు తప్పుగా నడిచినా జడ చిక్కిపోతుంది. అందు వల్ల ప్రతి ఒక్కరూ వరుస తప్పకుండా నిపుణతతో జడను అల్లుతారు. ప్రారంబంలో ఈ జడను అల్లడం నిదానంగా సాగుతుంది. తరువాత అతి వేగంగా అల్లబడుతుంది. ఈ వేగంలో కోలాట నృత్యం ప్రేక్షకులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇలా జడ కోపు పూర్తి అయిన తరువాత అందరూ ఒక పుష్పాకారంలో దగ్గరకు చేరుకుంట్టారు. ఆ తరువాత జడను ఎలా అల్లుతారో అలాగా మరలా ఎదురు తిరిగి జడను విడదీస్తారు. జడను అల్లినంత కష్టం వూడదీయటంలో వుండదు. విడదీయటం అతివేగంగా జరుగుతుంది. ఈ విధానం ఎంతో కనుల పండువుగా వుంటుంది.

16. జడకోపులో బాలికలు: ముఖ్యంగా జడకోపు కోలాటం బాలికలు వేయడం ఎంతో ఆనందంగా వుంటుంది. బాలికల్లో ఒకే ఎత్తు కలిగిన వారిని కోలాటానికి ఎంచు కుంటారు. అందరూ వాలు జడలు వేసి రంగు రంగుల పూలు ధరిస్తారు. ఒకే రంగు గల లంగాలు, చొక్కాలు తొడుగుతారు. రంగు రంగుల కోలాటపు చిరుతలు ధరించి వలయాకారంగా తిరుగుతూ వుంటే ఇంద్ర లోకంలో దేవతలు నృత్యం చేస్తున్నారా అనిపిస్తుంది. గొంతులు కలిసిన ఇద్దరు బాలికలు పాట ప్రారంభిస్తే దళంలోని బాలిక లందరూ ఒక్కసారిగా, గుమ్ముగా అందుకుంటారు. ఇలా పాడే బృందగానం, చెవుల కెంతో ఇంపుగా వుంటుంది. వీ జడ కోపు ప్రదర్శనం శాస్త్రయుక్తమైన

భరతనాట్యంలో ఒక భాగంగా కనిపిస్తుంది. ఈ కోలాట నృత్యాన్ని ఒక వ్యాయామ క్రీడగా, ప్రతి సాయంత్రమూ డ్రిల్లు క్లాసులో వేయిస్తూ వుండే వారు. బాలికల కోలాటంలో ఆ రోజుల్లో ఇలా పాట పాడుతూ వుండేవారు.

## 18. కోలాట పాటలు:

1. పాట: వటపత్రంబులు కోయుదు మా..
చందన గంధము తీయుదు మా
సఖియాజాక్షి మెడ పూయుదు మా
కోలాటంబులు వేయుదు మా
కోరిక తీరంగా మనము.

2. పాట: కోలు కోలన్న చెలియ మేలుకోలన్న ||కోలు||
ఒక్కడే రామప్పనాయుని కొక్కడే కుమారుడంట
మరోపాళెము సుళ్ళుదొర్లకు చుక్కవంటి అల్లుడంటా
కోలు కోలన్న చెలియ మేలుకోలన్న ||కోలు||

3. పాట: అందరీవాలే అడుగలేనురా గోపాలబాల
కొందరీవాలే కొసరలేనురా
అందరీవాలే అడుగలేను కొందరీవాలే కొసరలేను
ఒకనితోన ఓగులుచేసీ వరమాల్లే అడుగలేను ||అందరీ||
ఎడాది కొకపొట్టీ వుగాది పండగా
ఉగాది పండగ ఎచ్చానికీ ఏమీలేదు
పచ్చల సమరబాకు కుదురించు స్వామి||అందరీ||
చిన్నవానిది పెండ్లయింది అడుగున నాకు సిగ్గయితుంది||అందరీ||
పాడి ఎమము పట్టెమంచము
చిలుకుతాడు చేపించుస్వామి||అందరీ||
ముచ్చుట కోగిటి కుచ్చాలు దండా
ముంజేతి కొగటి వెండికడిమూ
బండసరము సన్నసవరము చాలుస్వామి||అందరీ||

4. పాట: అమ్మారో పూలమ్మే దాన్ని పిలువ రాదమ్మా
బామరో పూలమ్మే దాన్ని పిలువరాదమ్మా ||అమ్మారో||
వీపున విరజాజు లేమొ కలిగిన వాడమ్మ
కాలిన కాలందియేమొ కలిగిన వాడమ్మ
భూజాన భూచక్రాలు కలిగిన వాడమ్మ ||అమ్మారో||

5. పాట: చిన్నిదో చిన్నిదాన్నిరో
కముగుట్ల కొండమింద కలిసి నా స్వామి చిన్నిదో చిన్నిదాన్నిరో
వజ్రాలు తెచ్చి వాగిట్లోనేపోసి
వదినా మరదండ్లతో వాదొచ్చ రాజా ||చిన్నిదో||
పగడాలు తెచ్చి వాగిట్లో నేపోసి
వదినా మరదండ్లతో వాదొచ్చ రాజా ||చిన్నిదో||
పగడాలుతెచ్చి పంచలోనేపోసి
బావమరదలతో బాదొచ్చరాజా ||చిన్నిదో||
ముత్యాలుతెచ్చి మునికొంగులోపోసి
ముండమోపులతోన వాదొచ్చ రాజా||చిన్నిదో||
దావులో గూకోని దోసిలొగ్గుకోని
దోవూరి దొరబిడ్డ గురికాలుపాలాయ ||చిన్నిదో||

ఈ విధంగా బాలికలు పాటలు పాడుతూ నృత్యం చేస్తూ ప్రేక్షకులందర్నీ ముగ్ధుల్ని చేస్తారు. అలాగే మరి ఒక పాట గరుడాచల యక్షగానాన్ని చెంచులక్ష్మి - నరసింహ స్వామి సంతానాన్ని పోలిన పాట తెలంగాణా కోలాటంలో భార్యా భర్తల మధ్య జరిగే సంఘర్షణను సంవాద రూపంలో చిత్రిస్తారు

# CSTS ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జంగారెడ్డి గూడెం

# ఏలూరు జిల్లా.

**మార్కులు.** 25×2=50

## ప్రశ్నాపత్రం

1. కోలాటం అనగా

ఎ)సామూహిక ఆట. బి)సామూహిక ఆటకానిద సి)ఒక్కరు ఆడే ఆట. డి) పైవి ఎవి కావు (A)

2.కోల అనగా

ఎ) కర్ర పుల్ల బి) ఇనుప చువ్వ సి) రాగిచువ్వ. డి) వెండి చువ్వ (A)

3. ఆట అనగా

ఎ) క్రీడా. బి) పాట సి) సంగీతం. సి)సాహిత్యం (A)

4. విజయనగర రాజుల కాలంలో ఈ ప్రదర్శనలు ఎక్కువగా జరిగినట్లు ఒక చరిత్రకారుడు చెప్పాడు ఆ చరిత్రకారుని పేరు ఏమిటి.

ఎ) అబ్దుల్ రజాక్. బి)నసీం సి) తస్లీం. డి) ఇజాక్ (A)

5. పండితారాధ్య చరిత్రను ఎవరు రాశారు.

ఎ) పాల్కురికి సోమనాథుడు. బి) బమ్మెర పోతన సి) శ్రీనాధుడు. డి)తిక్కన (A)

6. పాల్కురికి సోమనాథుడు తన గ్రంథములో కోలాటం గురించి రాశాడు ఆ గ్రంథం పేరు ఏమిటి.

ఎ) బసవపురాణం. బి) పండితరాధ్య చరిత్ర సి) పాండురంగ మహత్యం. డి) పారిజాతపహరణ (B)

7.డా|| బిట్టు వెంకటేశ్వర్లు గారు రాసిన గ్రంథం పేరు ఏమిటి.

ఎ) జానపద విజ్ఞానం. బి) తెలుగు సామెతలు సి) తెలుగు జాతీయాలు. డి) తెలుగు పాటలు ( A )

8. ఉద్ది అనగా

ఎ) జత. బి) జత కానిది సి) ఒక్కరు. డి) పైవి ఏవి కావు ( A )

9. ఉద్ది లోని వారిని ఏమని పిలుస్తారు.

ఎ) ఉద్దికాడు. బి) పెద్దవాడు సి) చిన్నవాడు. డి) పైవి ఏవి కావు ( A )

10.కోపు-అనగా

ఎ) నాట్యం. బి) సాహిత్యం సి)పాట. డి) పైవి ఏవి కావు ( A )

11. కోలాటం లో పాటను, పాటతో పాటు ఆటను మొదలుపెట్టడాన్ని ఏమంటారు.

ఎ) ఎత్తుగడ. బి) సాహిత్యం సి) నాట్యం డి) పైవి ఏవి కావు ( A )

12. కోలాటంలో రెండవ కాలం నుంచి మూడవ కాలానికి వెళ్లడాన్ని ఏమంటారు.

ఎ) ఉసెత్తుకోవడం బి) ఎత్తుగడ సి) పరిగెత్తడం. డి) పైవి ఏవి కావు ( A )

13. ఉసేత్తుకోవడం అనేదానికి మరొక పేరు

ఎ) దుడుకు. బి) మెల్లగా నడవడం సి) ఆగడం. డి) పైవి ఏవి కావు ( A )

14. కోలాట పదానికి మరొక పేరు

ఎ) కొట్టుము. బి) కొట్టకపోవడం సి) ఎత్తుగడ. డి) పైవి ఏవి కావు ( A )

15. కోలాటం లో ఎంతమంది ఉంటారు.

ఎ)13-17. బి)7-9 సి)9-11. డి)20-40 ( D )

16. కోలాటం ఏ విధానంలో సంఖ్య ఉంటుంది.

ఎ) సరి సంఖ్య బి) బేసి సంఖ్య సి) సరి మరియు బేసి. డి) పైవి ఏవీ కావు ( A )

17. కోపుకు పర్యాయపదము

ఎ) నాట్యం. బి) కొట్టుము సి) ఎత్తుగడ సి) పాట ( A )

18. కోలాటం లో ఉన్న బృందం నాయకుని ఏమని పిలుస్తారు.

ఎ) అయ్యగారు. బి) పెద్దన్న సి) చిన్నాన్న సి) పైన చెప్పిన ఎవరూ కారు ( A )

19. కోలాటంలో గతిభేదాలను ఏమని పిలుస్తారు.

ఎ) కోపులు బి) ఎత్తుగడసి) ఉసెత్తుకోవడం డి) పైన చెప్పినవి ఏవి కావు ( A )

20. కోలాటం ఎప్పుడు ప్రదర్శిస్తారు.

ఎ) రాత్రి మాత్రమే బి) పగలు మాత్రమే సి) రాత్రి మరియు పగలు డి) పైవి ఏవీ కావు ( A )

21. జడకోపు కోలాటం లో తాళ్లు ఏ విధానంలో ఉంటాయి.

ఎ) సరి సంఖ్య బి) బేసి సంఖ్య సి) సరి మరియు బేసి సంఖ్య డి) పైవి ఏవి కావు ( A )

22.బసవపురాణం ఎవరి రచన.

ఎ) పాల్కురికి సోమనాథుడు. బి) తిక్కన సి) నన్నయ డి) ఎర్రన ( A )

23. పాల్కురికి సోమనాథుడు ఏ మతానికి చెందిన కవి.

ఎ) శైవ మతం బి) వైష్ణవ మతం సి) జైన డి) బౌద్ధ మతం ( A )

24.తయ్యకుతాదమితఅనిదేనిలోపలుకుతారు

ఎ) బుర్రకథ బి) హరికథ సి) కోలాటం డి) నాటకం ( C )

25. పాల్కురికి సోమనాథుడు కోలాటాన్ని ఏమని పిలిచాడు.

ఎ) కోలాటం గొడియ బి) నాట్యం సి) కొట్టుము డి) దండనర్ధనం ( A )

జానపద కళారూపం కోలాటం డా. జి. వెంకట లాల్

| S. NO | REGISTRATION NUMBER | NAME OF THE STUDENT | CLASS | SIGNATURE |
|---|---|---|---|---|
| 1 | 223366202024 | B Ram Prasad | II BA (HET) | B. Ram Prasad |
| 2 | 223366202026 | B Divya | II BA (HET) | B. Divya |
| 3 | 223366202028 | D Saradhi | II BA (HET) | D. Saradhi |
| 4 | 223366202029 | G Nandini | II BA (HET) | G. Nandini |
| 5 | 223366202031 | K Chandu | II BA (HET) | K. Chandu |
| 6 | 223366202032 | K Ramarao | II BA (HET) | K Ramarao |
| 7 | 223366202033 | K Keerthi Sri | II BA (HET) | K. Keerthi Siri |
| 8 | 223366202034 | K Durga Bhavani | II BA (HET) | K. Durga Bhavani |
| 9 | 223366202035 | K Shiva Drowpathi | II BA (HET) | K Shiva |
| 10 | 223366202036 | M Pujitha | II BA (HET) | M. Pujitha |
| 11 | 223366202038 | M Phani Kumar | II BA (HET) | M. Phani Kumar |
| 12 | 223366202040 | S Sandya | II BA (HET) | S. Sandya |
| 13 | 223366202041 | T Padma Raagam | II BA (HET) | T. పద్మరాగం |
| 14 | 223366202043 | T Pujitha | II BA (HET) | T. Pujitha |
| 15 | 223366202044 | T Manikya Jyothsna | II BA (HET) | T. Manikya Jyothsna |
| 16 | 223366202045 | B Pravallika | III B.A (HET) | B. Pravallika |
| 17 | 213366202046 | B. RAMAKRISHNA | III B.A (HET) | B. Rama. krishna |
| 18 | 213366202047 | B. SIDHARTHA | III B.A (HET) | B. Sidhartha |
| 19 | 213366202049 | B. AVINASH REDDY | III B.A (HET) | B. [illegible] |
| 20 | 213366202050 | B. VAMSI | III B.A (HET) | B. VAMSI |
| 21 | 213366202052 | D. PRADEEP KUMAR | III B.A (HET) | D. Pradeep |

20

జానపద కళారూపం కోలాటం డా. జి. వెంకట లాల్

| | | | | |
|---|---|---|---|---|
| 22 | 213366202054 | K DHANALAKSHMI | III B.A (HET) | K. Dhanalakshmi |
| 23 | 213366202055 | K. SAI KUMAR | III B.A (HET) | K. Sai Kumar |
| 24 | 213366202056 | K. AJAY | III BA (HET) | K. Ajay |
| 25 | 213366202058 | K. SAI BHARATH | III B.A (HET) | K. Sai Bharath |
| 26 | 213366202060 | KUNJA SRAVANI | III B.A (HET) | K. SRAVANI |
| 27 | 213366202061 | MACHA MADHAVI | III B.A (HET) | M. Madhavi |
| 28 | 213366202062 | MADAKAM AKHILA | III B.A (HET) | M. Akhila |
| 29 | 213366202063 | MADAKAM PRIYANKA | III B.A (HET) | M. Priyanka |
| 30 | 213366202064 | M. SANDHYA RANI | III B.A (HET) | M. Sandhya Rani |
| 31 | 213366202065 | M. VASUVARA PRASAD | III B.A (HET) | M. Vasuvara Prasad |
| 32 | 213366202066 | M. VENKATA NAGENDRA | III B.A (HET) | M.V. Nagendra |
| 33 | 213366202067 | NARAM SIREESHA | III B.A (HET) | N. Sireesha |
| 34 | 213366202068 | NARAM SOBHARANI | III B.A (HET) | N. Shobharani |
| 35 | 213366202070 | NUPA KAVITHA | III B.A (HET) | N. కవిత |
| 36 | 213366202071 | P V VENKATESWARA RAO | III B.A (HET) | P.V. Venkateswara Rao |
| 37 | 213366202072 | PUNEM CHANTI | III B.A (HET) | P. Chanti |
| 38 | 213366202075 | SODEM LAVANYA | III B.A (HET) | S. LAVANYA |
| 39 | 213366202076 | SUNNAM ANJALI | III B.A (HET) | S. Anjali |
| 40 | 213366202077 | THURSAM SWATHI | III B.A (HET) | T. SWATHI |

Convener IQAC Principal

| S. NO | REG. NO | 21 | 22 | 23 | 24 | 26 | 27 | 28 | 29 | 1 | 2 | 4 | 5 | 6 | 7 | 8 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 25 | 26 | 27 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
